క్లుప్తంగా

వైభవంగా సత్తెమ్మ జాతర ప్రారంభం



అమ్మవారికి ప్రత్యేక పూజలు చేస్తున్న దృశ్యం

ఉండి: పెదపుల్లేరు సత్తెమ్మ అమ్మవారి 59వ జాతర మహోత్సవాలు శనివారం ప్రారంభమయ్యాయి. ఈ సందర్భంగా గ్రామ పొలిమేర నుంచి గరగనృత్యాలు, బుట్టబొమ్మలు, విచిత్ర వేషధారణ, బాణసంచా కాల్పులతో అమ్మవారిని ఆలయానికి ఊరేగింపుగా తీసుకువచ్చారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు, కుంకుమ పూజలు జరిపారు. అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు పోటెత్తారు. ఈ జాతర మహోత్సవాలు ఈనెల 25వ తేదీ వరకు వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. కలిదిండి రామకృష్ణంరాజు, భాస్కరరాజు, సుబ్రహ్మణ్యంరాజు, శ్రీనువాసరాజు, కృష్ణానందవర్మ, నర్సింహరాజు, మురళీకృష్ణంరాజు ఏర్పాట్లను పర్యవేక్షించారు.

వెంకన్న సన్నిధిలో...

భీమవరం (ప్రకాశంచౌక్): హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి సమేత వెంకటేశ్వర స్వామివారిని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి శనివారం దర్శించుకున్నారు. మందిర అధ్యక్ష, కార్యదర్శులు కంతేటి వెంకటరాజు, కుక్కల బాల, ఆలయ అర్చకులు శ్రీనివాస చార్యులు వారికి పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. ప్రత్యేక పూజలను నిర్వహించి ఆలయ మర్యాదలతో వారిని సత్కరించారు. ఆర్డీఓ శ్రీనివాసులు రాజు, తహసీల్దార్ శివకుమార్, చెరుకువాడ రంగసాయి, సరిపిడకల రామారావు పాల్గొన్నారు.

ముగిసిన సదస్సు

భీమవరం: ప్రపంచవ్యాప్తంగా అభివృద్ధి చెందుతున్న తాజా సాంకేతికత, సాంకేతిక నైపుణ్యాన్ని అందిపుచుకోడానికి స్మార్ట్ సస్టైనబుల్ ఎనర్జీ సిస్టమ్స్ అంతర్జాతీయ సదస్సు ఎంతగానో దోహదం చేస్తుందని భీమవరం విష్ణు ఇంజనీరింగ్ ప్రిన్సిపల్ మంగం వేణు అన్నారు. కళాశాల ఎలక్ట్రికల్ అండ్ ఎలక్ట్రానిక్స్ ఇంజనీరింగ్ డిపార్ట్‌మెంట్ ఆధ్వర్యంలో రెండు రోజులు పాటు నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు శనివారం ముగిసింది. కాంచీపురం ట్రిపుల్ ఐటీ అసోసియేట్ ప్రొఫెసర్ బి చిట్టిబాబు, కళాశాల డైరెక్టర్ దశిక సూర్యనారాయణ పాల్గొన్నారు.

నాణ్యతా ప్రమాణాల పరిశీలన

భీమవరం అర్బన్: గొల్లవానితిప్పలో కొప్పర్తి వీరాస్వామి ప్రాథమిక ఆరోగ్యం కేంద్రంలో నేషనల్ క్వాలిటీ అస్యూరెన్స్ స్టాండర్డ్స్ (హెచ్ క్యూఎస్) బృంద సభ్యులు రెండో రోజు శనివారం నాణ్యత ప్రమాణాలను పరిశీలించారు. డాక్టర్ ఎమ్ఎస్ సౌమ్య మహంతి నేతృత్వంలో సభ్యులు పీహెచ్‌సీని పర్యవేక్షించి ఔట్ పేషెంట్స్ ఎంత మంది వస్తున్నారు? వారికి ఎలాంటి వైద్య సేవలు అందుతున్నాయి? ఆస్పత్రిలో సౌకర్యాలు పరిశీలించారు. రోగులకు అందిస్తున్న వైద్య సేవలు ఆన్‌లైన్ విధానం తదితర వాటిపై వైద్యాధికారులతో చర్చించారు. వీరి వెంట బృంద సభ్యులు ప్రీతీష్ సూర్యకాంత్ లెజెడె, జిల్లా క్వాలిటీ మెడికల్ ఆఫీసర్ తోటే అనిత, పీహెచ్‌సీ వైద్యాధికారిని ఎ.అరుణరాణి ఉన్నారు.

రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా భీమవరం

ప్రభుత్వ విప్, గ్రంధి శ్రీనివాస్



సింహాద్రి అప్పన్న గుడి వద్ద బీటీ రోడ్డును ప్రారంభిస్తున్న ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్

భీమవరం (ప్రకాశంచౌక్): అభివృద్ధిలో భీమవరం నియోజకవర్గాన్ని రాష్ట్రంలోనే ఆదర్శవంతంగా తీర్చిదిద్దుతున్నామని ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ అన్నారు. భీమవరం పట్టణంలో రూ.2.55 కోట్ల నిధులతో నిర్మించిన పలు సీసీ, బీటీ రోడ్లను, మరికొన్ని అభివృద్ధి పనులను శనివారం ఆయన ప్రారంభించారు. ముందుగా నాచువారి సెంటర్ లో రూ.9 లక్షలతో నిర్మించిన సీసీ రోడ్డు, ఆర్‌సీసీ శ్లాబ్ కల్వర్టును ప్రారంభించారు. అదే మాదిరిగా సింహాద్రి అప్పన్న గుడి వద్ద రూ.15 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును ప్రారంభించారు. తదనంతరం రెస్ట్ హౌస్ రోడ్డు నుంచి సింహాద్రి అప్పన్న గుడి వరకూ రూ.30 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును, పొట్టి శ్రీరాములు విగ్రహం వద్ద రూ.40 లక్షలతో నిర్మించిన బీటీ రోడ్డును ఆయన ప్రారంభించారు. తదనంతరం శ్రీరామపురం కల్వర్టు వద్ద డీఎన్ఆర్ కాలేజీ వంతెన వరకూ రూ.1.32 కోట్లతో నిర్మించే బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేసిన ఆయన కాస్మో క్లబ్ వద్ద నిర్మించిన సీసీ రోడ్డును ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ గత నాలుగున్నరేళ్లుగా భీమవరం పట్టణాన్ని అభివృద్ధి చేసేందుకు ఇప్పటికే వంద కోట్లకు పైబడి నిధులను వెచ్చించామన్నారు. పట్టణంలో త్వరలోనే మూడు మంచినీటి రిజర్వాయర్లను ప్రజా వినియోగంలోకి తీసుకువస్తామన్నారు. మొన్నటివరకూ పట్టణంలో కోటి లీటర్ల మంచినీరు సరఫరా అయ్యేదని అయితే దాని కెపాసిటీని 2.70 కోట్ల లీటర్లకు పెంచడం జరిగిందన్నారు. యనమదుర్రు డ్రెయిన్ పై నిరుపయోగంగా ఉన్న మూడు వంతెనల అప్రోచ్ రోడ్ల నిర్మాణం నిమిత్తం రూ.36 కోట్ల నిధులను మంజూరు చేశారు.

శానిటరీ ఇన్‌స్పెక్టర్, సెక్రటరీలకు మెమోలు జారీ చేయండి

పట్టణంలో ఎక్కడైనా చెత్త కనిపిస్తే సంబంధిత అధికారులు, సిబ్బందిపై ప్రభుత్వపరంగా చర్యలు తీసుకుంటామని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ హెచ్చరించారు. పెద్ద మసీదు ఎదురుగా ఉన్న రోడ్లో చెత్త ఉండడాన్ని గమనించిన ఆయన వెంటనే శానిటరీ ఇన్‌స్పెక్టర్‌కు ,సెక్రెటరీకు మెమోలు ఇవ్వాలని మున్సిపల్ కమిషనర్ ఎం.శ్యామలను ఆదేశించారు. ప్రతిరోజూ శానిటేషన్ పై పర్యవేక్షణ చేయాలని సంబంధిత మున్సిపల్ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఈ త్రినాధరావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు తోట బోగయ్య, పార్టీ నాయకులు కామన నాగేశ్వరరావు, కోడే యుగంధర్, నల్లం రాంబాబు, చెల్లబోయిన సూర్య ప్రకాష్, మాదిరెడ్డి శ్రీనివాస్, మద్దుల కరుణాకర్ , కందికట్ల ఎడ్వర్డ్, షేక రబ్బాని, ఎండీ నజారుద్దీన్, బలే ఏసుబాబు, వీరయ్య, పత్తివాడ రాజేంద్ర, తాడి వెంకటేశ్వరరెడ్డి, అశోక్‌బాబు, తాలా శ్రీను, లక్ష్మీపతిరాజు, గొట్టుముక్కల సుబ్బరాజు, మెట్టా మురళి, కురిశేటి కాశి, వేంద్ర జయరాం, రామాయణం గోవిందు, రామాయణం సత్యనారాయణ, గుంటి ప్రభు, తదితరులు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా నరేష్

పాలకోడేరు: పాలకోడేరు మండల డిప్యూటీ తహసీల్దార్‌గా జి నరేష్ శనివారం బాధ్యతలు స్వీకరించారు. మొగల్తూరులో పనిచేస్తున్న ఆయన బదిలీపై రాగా, ఇప్పటివరకు ఇక్కడ పనిచేసిన సూర్యనారాయణరాజు మొగల్తూరుకు బదిలీ అయ్యారు. డిప్యూటీ తహసీల్దార్ నరేష్ బాధ్యతలు స్వీకరించిన వెంటనే తహసీల్దార్ కె నాగార్జునను మర్యాద పూర్వకంగా కలిశారు.

జూదరుల అరెస్ట్

పాలకోడేరు: శృంగవృక్షం శివారులో కోడిపందేలు, జూదం ఆడుతున్న వారిపై పోలీసులు శనివారం దాడి చేశారు. ఈ దాడుల్లో రూ.9020, 13 మోటారు సైకిళ్లు, 5 మొబైల్ ఫోన్లు, ఒక కోడి, ఒక కోడి కత్తిని స్వాధీనం చేసుకుని పదిమందిపై కేసు నమోదు చేసినట్లు పాలకోడేరు ఎస్సై నాళం శ్రీనివాసరావు తెలిపారు.

నేడు వలంటీర్లకు వందనం

భీమవరం అర్బన్: స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజినీరింగ్ కళాశాల ఐ బ్లాక్‌లో ఆదివారం వలంటీర్లకు వందనం కార్యక్రమం నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ వెంకటరమణ శనివారం విలేకరులకు తెలిపారు. ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ చేతులు మీదుగా వలంటీర్లకు సేవా వజ్ర, సేవా రత్న, సేవా మిత్ర అవార్డులు ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు.

సంక్షేమ పాలన చరిత్రాత్మకం

- డీసీసీబీ చైర్మన్ పీవీఎల్
- యండగండిలో గడప గడపకు మన ప్రభుత్వం



యండగండిలో సంక్షేమ పథకాల బ్రోచర్ అందజేస్తున్న డీసీసీబీ చైర్మన్ పీవీఎల్, ప్రజాప్రతినిధులు

ఉండి: ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అందిస్తున్న సంక్షేమ పాలన చరిత్రలో సువర్ణాక్షరాలతో నిలిచిపోతుందని డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నర్సింహరాజు అన్నారు. యండగండి 2వ సచివాలయ పరిధిలో శనివారం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని గ్రామ సర్పంచ్ గోగులమండ చినకృష్ణమూర్తి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీఎల్ ఇంటింటికీ వెళ్లి లబ్ధిదారులకు సంక్షేమ పథకాలను వివరించి బ్రోచర్లు అందజేశారు. అనంతరం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ సీఎం వైఎస్ జగన్ అందిస్తున్న పారదర్శక పాలన గతంలో ఎన్నడూ చూడలేదని ప్రజలే చెబుతుండడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. నర్సాపురం పార్లమెంట్ స్థానాన్ని ఓ బీసీ మహిళకు కేటాయించిన ఘనత వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోయే ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ వైఎస్ జగన్‌కు అండగా నిలబడాలని కోరారు. కార్యక్రమంలో ఎంపీపీ ఇందుకూరి శ్రీహరినారాయణరాజు, వైస్ ఎంపీపీ దత్తాల సుజాతరాణి, వేగేశ్న వేణు, వెలగపల్లి టోనీ, జీ సుందర్‌కుమార్, కాలా రామావతారం, సర్వేశ్వరరావు, కాలా శ్రీనివాసరావు, వర్ధనపు ప్రసంగి, మానుకొండ నాగరాజు, జంగం ఇస్సాకు, రాష్ట్ర కార్పొరేషన్ డైరెక్టర్‌లు గులిపల్లి అచ్చారావు, కొత్రపాటి అనిత, కరిమెరక శివనాగరాజు, గలావిల్లి ధనుంజయ, గుండాబత్తుల సుబ్బారావు, తదితరులు పాల్గొన్నారు.

సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

కాళ్ల: జిల్లా పరిషత్ నిధులు రూ.10 లక్షలతో కాళ్ల మండలం జువ్వలపాలెం గ్రామంలో తూర్పుకాపుల పేటలో సీసీ రహదారి నిర్మాణానికి శనివారం డీసీసీబీ చైర్మన్ పీవీఎల్ నరసింహరాజు భూమి పూజ కార్యక్రమం నిర్వహించారు. జెడ్పీటీసీ పచ్చిగోళ్ళ సోమేశ్వరరావు శ్రద్ధ తీసుకుని గ్రామాల వారీగా నిధులు కేటాయిస్తున్నారన్నారు. ఎంపీపీ పెన్మెత్స శిరీష విశ్వనాథరాజు, గ్రామ సర్పంచ్ మీసాల రమణ, ఉప సర్పంచ్ కటారి లక్ష్మీపతి రాజు, రుద్రరాజు రామకృష్ణ రాజు, ఎంపీటీసీ మీసాల శ్రీనివాస్, పార్టీ నేతలు పాల్గొన్నారు.

జాతీయ లోక్‌అదాలత్‌ను వినియోగించుకోండి



సదస్సులో మాట్లాడుతున్న న్యాయవాదులు

ఉండి: మార్చి 9వ తేదీన జరిగే జాతీయ లోక్‌అదాలత్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని న్యాయవాదులు పీ అంబేద్కర్,, బీ సురేష్‌కుమార్ అన్నారు. చెరుకువాడ గ్రామ సచివాలయంలో సర్పంచ్ కొండవేటి సాంబశివరావు ఆధ్వర్యంలో 3వ అదనపు జిల్లా జడ్జి భీమవరం వారి ఆదేశాల మేరకు శనివారం న్యాయవిజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా న్యాయవాదులు మాట్లాడుతూ కేసులు రాజీ చేసుకునేందుకు లోక్‌అదాలత్ మంచి అవకాశమన్నారు. తప్పనిసరిగా వాహనదారులు 18 ఏళ్లు నిండినవారై, డ్రైవింగ్ లైసెన్సు కలిగి ఉండాలన్నారు. అలాగే ప్రతివాహనం థర్డ్ పార్టీ ఇన్సూరెన్స్ కలిగి ఉండాలన్నారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఎస్.రవీంద్ర, గ్రామ కార్యదర్శి కే గోపాలకృష్ణ, పీఎల్‌వీ పీ బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

భీమవరంలో..

భీమవరం: మార్చి 9న నిర్వహించే జాతీయ లోక్ అదాలత్‌లో రాజీ చేయదగిన కేసులను రాజీ చేయడానికి పోలీసులు కృషిచే యాలని భీమవరం ప్రిన్సిపల్ సివిల్ జడ్జి ఎ.పవన్‌కుమార్ అన్నారు. సివిల్ జడ్జి కోర్టులో పెండింగ్‌లో ఉన్న ఆకివీడు, భీమవరం రూరల్, ఆకివీడు ఎక్సైజ్ పోలీస్ స్టేషన్లకు సంబంధించిన రాజీ పడదగిన క్రిమినల్, ఎక్సైజ్, చెక్ బౌన్స్ కేసులు రాజీచేసి కక్షిదారులకు సమన్యాయం అదించాలని శనివారం కోర్టు ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. రాజీ పడదగిన కేసులను గుర్తించి బాధితులు, ముద్దాయిలకు సమన్యాయం జరిగేలా కౌన్సెలింగ్ ఇవ్వాలన్నారు. ప్రతి కోర్టులోనూ ముందస్తు లోక్ అదాలత్ బెంచ్‌లను నిర్వహిస్తున్నామని వాటిని ఉపయోగించుకోవాలని కోరారు.

లైంగిక వేధింపుల నిరోధక చట్టంపై అవగాహన

వీరవాసరం: ప్రతి ఉద్యోగి, విద్యార్థి లైంగిక వేధింపుల నిరోధక చట్టం పై అవగాహన కలిగి ఉండాలని, విద్యార్థులు మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని న్యాయవాదులు కేవీ రమేష్, సి.జ్వాలా శ్రీనివాస్ తెలిపారు. శనివారం వీరవాసరం శ్రీ మద్దాల బులి తాతయ్య నర్సమాంబ డిగ్రీ కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించి, పలు అంశాలపై అవగాహన కల్పించారు.

వైఎస్సార్ సీపీ పట్టణ, మండల కమిటీల నియామకం

వైఎస్సార్ సీపీ పట్టణ, మండల అధ్యక్షులు వీరే



తోట భోగయ్య, భీమవరం టౌన్



కడలి ధర్మారావు, వీరవాసరం



అంబటి రమేష్, ఆకివీడు టౌన్



అన్యెం కృష్ణ, ఆకివీడు మండలం



జీ నాయుడు కాళ్ల మండలం



పి.వెంకట రామకృష్ణ ఆంజనేయ రాజు, ఉండి



కటిక శ్రీదేవి, పాలకోడేరు

భీమవరం: భీమవరం పట్టణ వైఎస్సార్ సీపీ నూతన కమిటీని పార్టీ అధ్యక్షుడు, సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు నియమించినట్లు పార్టీ కేంద్ర కార్యాలయం శనివారం తెలిపింది. పార్టీ పట్టణ అధ్యక్షుడిగా తోట భోగయ్య, ప్రధాన కార్యదర్శులుగా మల్లుల శ్రీనివాసరావు, మాదిరెడ్డి శ్రీనివాస్, కందికట్ల నాగరాజు, ఉపాధ్యక్షులుగా గాదిరాజు రామరాజు, సరిపిడకల వెంకటేశ్వరరావు, కార్యదర్శులుగా కొప్పుల సత్తిబాబు, ముత్యాల బుజ్జి, కోట్ల కృష్ణబాబు, గొట్టుముక్కల సుబ్బరాజు, బొర్రా వాసు, కోశాధికారిగా పులవర్తి సాయి, కార్యవర్గ సభ్యులుగా ముదునూరి స్వాతిసుబ్బరాజు, ఎండీ ఇర్ఫాన్, పాలా సత్యనారాయణ, మోటుపల్లి కాశీవిశ్వనాథ్, ఉప్పులూరి సుధాకర్, బి ధర్మారావు, వర్ధినీడి సత్యనారాయణ, ఐలా వెంకటనర్సమ్మ, పూజారి వెంకటలక్ష్మి, యడ్ల పుష్ప, కొండేటి సుధాకర్, కొమ్ము శ్రీను, మహ్మద్ పాషా, పోడూరి శ్రీను, రేవులగడ్డ ఇజ్రాయేలురాజు నియమితులయ్యారు.

వీరవాసరం మండల కమిటీ..

వీరవాసరం: వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ వీరవాసరం మండల అధ్యక్షుడిగా కడలి ధర్మారావు, ప్రధాన కార్యదర్శులుగా కందుల దుర్గేష్, గుబ్బల శ్రీను, కర్రి రవికుమార్, ఉపాధ్యక్షులుగా భోగిరెడ్డి శ్రీనివాసరావు, గోడి షణ్ముఖరావు, కార్యదర్శులుగా కడలి శ్రీరాములు, కొమ్మన శ్రీను, ఆదిరెడ్డి అప్పారావు, ఎం సురేష్, జవ్వాది రాంబాబు, కోశాధికారిగా ముద్రగళ్ల ఏసురాజు, కార్యవర్గసభ్యులుగా పిల్లి నర్సింహమూర్తి, మోగంటి నాగేశ్వరరావు, సవరం నారాయణరావు,ముదునూరి పద్మావతి, కేతా లక్ష్మీదుర్గ, కడలి నర్సింహస్వామి, లంక సత్యనారాయణ, బండి మణి, కడలి శ్రీను, నార్కెడమిల్లి రమేష్, కురెళ్ల శ్రీరాములు, గుబ్బల అనంతలక్ష్మి, అయినం సత్యనారాయణ, దాట్ల శేఖర్, పత్తుల మేరీ మాత నియమితులయ్యారు.

ఆకివీడు పట్టణ కమిటీ

ఆకివీడు: ఆకివీడు పట్టణ కమిటీ అధ్యక్షుడిగా అంబటి రమేష్, ఉపాధ్యక్షులుగా షేక్ రసూల్(ఆరీఫ్), సందా కేశవరావు, జనరల్ సెక్రటరీగా ఊడిగ శ్రీనివాస్, కుంకట్ల దానయ్య, ఉప్పాడ చిన్న రామారావు, కార్యదర్శులుగా షేక్ మాబూ, గోబేరు శ్రీదేవి, కట్టా శ్రీనివాసరావు, షేక్ వల్లీ సాహెబ్, పెరికేటి గంగరాజు(గంగయ్య), కోశాధికారిగా పులవర్తి లక్ష్మణ స్వామి, కార్యవర్గ సభ్యులుగా గంటా హేమలత, శలా ఫణికుమార్, లావేటి హైమ, మాసిపోగుల స్వర్ణలత, కొటికలపూడి అంజిబాబు, అలుగు మరియమ్మ, మద్దా రమేష్ బాబు, కూన మరియమ్మ, పెసంగి శ్రీనివాస్, మునగల పద్మ, ముప్పిడి ఎస్తేరు రాణి, ఎన్ని రమణ, కుంచాడ యశోద, తీపర్తి గంగాధర్, కొప్పనాతి అనురాధ నియమితులయ్యారు.

ఆకివీడు మండల కమిటీ

అధ్యక్షుడిగా అన్యెం కృష్ణ, ఉపాధ్యక్షులుగా కత్తుల శ్రీను, గొట్టుముక్కల లలిత, జనరల్ సెక్రటరీలు నిమ్మల శ్రీనివాస్, నున్న గణపతి, సుంకర శ్రీను, కార్యదర్శులుగా చిగురుపల్లి లక్ష్మి, కమతం మహేష్, కట్రెడ్డి వెంకట సత్యనారయాణ మూర్తి, తటపర్తి లక్ష్మి, పాగొల్లు ప్రభుదాసు, కోశాధికారి కోయ అయ్యన్న, కార్యవర్గ సభ్యులుగా బేతల సుజాత, మిద్దే శ్రీను, వర్రే మోషేన్, వంటబత్తుల మరియమ్మ, చుక్కాపు లక్ష్మికుమారి, అంగర జ్యోతి శ్రావణి, మండెల వెంకట శ్రీరామమూర్తి, కుసుమ పండుబాబు, జవ్వాది నాగేశ్వరరావు, పాతగొలుసు ఎస్తేరు రాణి, మద్దా ఉషారాణి, కాయల విజయ కుమారి, తాంద్ర జయలక్ష్మి, పాత లక్ష్మికాంత, రాజులపాటి శ్రీను నియమితులయ్యారు.

కాళ్ల మండల కమిటీ

వైఎస్సార్ సీపీ కాళ్ల మండల అధ్యక్షుడిగా జీఎన్‌వీఎస్ఎస్ఎస్.నాయుడు(రాంబాబు), ఉపాధ్యక్షులు ఈదా నానిబాబు, వేగేశ్న విజయరామరాజు, జనరల్ సెక్రటరీ మోసాల అశోక్, కందుల హనుమ, వేగేశ్న బాల వెంకట నాగరాజు, కార్యదర్శులుగా ఇళ్ల సీతా మహాలక్ష్మి, రేవు శ్రీనివాసరావు, కొల్లి రామారావు, పిట్టా కృపావరం, పడమటి వరలక్ష్మి, కోశాధికారిగా బోదనపు కన్నయ్య, కార్యవర్గ సభ్యులుగా గనిశెట్టి షణ్ముఖ, ఆముదాలపల్లి సరస్వతి, తిరుమాని నాగలక్ష్మి, దేవకోటి ధన లక్ష్మి, మెంటే స్రవంతి, సరిపల్లి దుర్గాప్రసాద్, విపుర్తి రవి, మర్రి సుందర మాణిక్యాం, నమధి చిన్నారి, మట్టా కనక దుర్గ, అల్లూరి రామకృష్ణంరాజు, గుత్తుల కాంచన, మందపాటి నాగరాజు, చెల్లబోయిన ఇందిర, మనపుల జయబాబులను నియమించారు.

ఉండి మండల కమిటీ

వైఎస్సార్ సీపీ ఉండి మండల అధ్యక్షులుగా పెన్మెత్స వెంకట రామ కృష్ణ ఆంజనేయ రాజు, ఉపాధ్యక్షులుగా గెద్ద భోగేశ్వరరావు, రాయి సతీష్, జనరల్ సెక్రటరీలుగా గలావిల్లి ధనుంజయ్, పాటూరి శ్రీనివాస్, చేబోలు వెంకన్న, సెక్రటరీలుగా కానుబోయిన వెంకట సత్యనారాయణ, గెద్దం భాగ్యరాజు, వీరమల్లు మల్లేశ్వరరావు, చిరికి కుమారి, జక్కంశెట్టి సుబ్రహ్మణ్యం, నక్కా బాల, మత్తే శ్యామ్‌బాబు, వర్ణపు శాంతిబాయ్, పాము అలీషా, నెమిలికంటి మహిమ కుమారి, పెద్దా పాపాయమ్మ, మెరుపు నాగమణి, గుబ్బల గణపతి, షేక్ రేష్మా బేబీ, కటికరెడ్డి ధనలక్ష్మి, కళిరెడ్డి నూకాలమ్మ, కొత్రపాటి మేరి లీలా రత్నకుమారి, కోనా రామకృష్ణ, పచ్చిగోళ్ల లక్ష్మీ దుర్గ, పసలపూడి అన్నపూర్ణ, బొడ్డు చిన్న సూరమ్మ నియమితులయ్యారు.

పాలకోడేరు మండల కమిటీ

వైఎస్సార్ సీపీ పాలకోడేరు మండల అధ్యక్షులుగా కటిక శ్రీదేవి, ఉపాధ్యక్షులుగా దుంది అశోక్, మురపాక వాసు, జనరల్ సెక్రటరీలుగా ఆళ్ల నాగేశ్వరరావు, పంపన రామకృష్ణ, కమ్మిలి భాస్కరరాజు, కార్యదర్శులుగా కలిదిండి గౌతం రాజు, కొండపల్లి రాజ రాజేశ్వరి, కాసా వెంకట అప్పారావు, వీరవల్లి ముత్యాలరావు, పాలా జ్యోతి, కోశాధికారిగా కాటూరి శాంత కుమారి, కార్యవర్గ సభ్యులుగా మేడిది సంధ్య, గుమల చేపోరా, కంచరాని సురేష్, జొన్ని ఫ్లోరెన్స్, టఖాకు మహేష్, గుతల దేవి శ్రావణి, తోట పవన్, కామాజి దుర్గ, గడిపల్లి లక్ష్మి, మలుల్ల సూర్యకళ, మేరుగుమిల్లి వెంకట రమణ, పరుమళ్ల మల్లేశ్వరరావు, నక్కా దాసు, గోడి రమేష్, బొక్కా వెంకట లక్ష్మి నియమితులయ్యారు.

ఉత్సాహంగా హ్యాకథాన్ పోటీలు

భీమవరం: స్థానిక ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రజ్వలన 2కే24 పేరిట రెండు రోజులపాటు నిర్వహించిన హ్యాకథాన్ పోటీల్లో చెన్నైలోని సెయింట్ జోసెఫ్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు ప్రథమ స్థానం సాధించారని పోటీల కన్వీనర్ వి చంద్రశేఖర్ చెప్పారు. శనివారం కళాశాలలో విజేతలకు బహుమతులు అందజేసి వివరాలను వెల్లడించారు. ఎస్ఆర్‌కేఆర్ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులకు ద్వితీయ స్థానం, బెంగళూరుకు చెందిన ప్రెసిడెనీ ఇంజనీరింగ్ కళాశాల విద్యార్థులు తృతీయ స్థానం సాధించారు. ఎంఎస్ పవన్ కుమార్‌రాజు, కళాశాల డైరెక్టర్ ఎం జగపతిరాజు, ప్రిన్సిపాల్ కేవీమురళీకృష్ణంరాజు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాలు భేష్

భీమవరం: రాష్ట్ర ప్రభుత్వం మన బడి నాడు–నేడు పేరుతో ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగు పరచడం అభినందనీయమని ఎస్‌టీయూ రాష్ట్ర అధ్యక్షుడు ఎల్.సాయి శ్రీనివాస్ తెలిపారు. సంఘం 77వ రాష్ట్ర కౌన్సిల్ సమావేశాలు భీమవరంలో శనివారం ప్రారంభమయ్యాయి.

వైఎస్సార్ సీపీలో చేరికలు



వైఎస్సార్‌సీపీలో చేరుతున్న వారికి పార్టీ కండువాలు వేసి ఆహ్వానిస్తున్న గ్రంధి శ్రీనివాస్

భీమవరం: వీరవాసరం మండలం కొణితివాడ గ్రామానికి చెందిన టీడీపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో గ్రామ ఉపసర్పంచ్ నాగరాజు శ్రీనివాసరాజు ఆధ్వర్యంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ఆకర్షితులై పార్టీలో చేరుతున్నట్లు వారు తెలిపారు. వారికి ప్రభుత్వ విప్, భీమవరం ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ వైఎస్సార్ సీపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.